

వెండి వెన్నెల కాస్తోంది. గండు కోయిల కూస్తోంది. అది సముద్రమో, సరోవరమో సరిగ్గా జ్ఞాపకంలేదు కాని, ఆ ఒడ్డున కూర్చుని ఎవరికోసమో ఎదురు చూస్తున్నాను. ఇంతలో వెనక నుంచి మెల్లిమెల్లిగా అడుగులు వేసుకుంటూ హంసలా సురేఖ వచ్చి (వెనక నుంచి హంసలా వచ్చిందని నేను ఎలా చెప్పగలిగాను అని ఆలోచించకండి) నా కళ్ళు మూసింది. నా గుండె ల్లోకి మన్మథుడు బాణం వేసినట్లయింది. ఆ బాధ అంతా ఒక్క మాటలో తెలిసేటట్లు "సురేఖా" అన్నాను అదోలా—

"బారెడు పొద్దెక్కినా ఏమిటా మొద్దు నిద్దర. లేవండి. ఎవరైనా చూస్తే నవ్విపోయేరు." అని నా అర్ధాంగి కర్కశంగా నా మధుర స్వప్నాన్ని మట్టిచేసి, నన్ను నిద్రలేపేసింది.

కళ్ళు తెరచి చూసాను. గండు కోయిల లేదు. బయట కాకులు 'కావ్ కావ్'మని గోల చేస్తున్నాయి. బద్ధకం తీరక గట్టిగా ఆవలించాను.

"ఊఁ.... లేవండి"అని కసిరింది నా శ్రీమతి. లేవక తప్పిందికాదు. అంత నిర్దయగా మాట్లాడుతున్నది తనేనా అన్పించింది. ఒక్కసారి 'మనో పుస్తకంలో' మూడు సంవత్సరాలు పేజీలు వెనక్కి తిరిగాయి.

మూడేళ్ళ క్రితం, నాకు పెళ్ళికాక పూర్వం మామయ్యగారింటికి వేసంగి సెలవులకి వెళ్ళాను. అప్పటికి 'సురేఖ' నాకు కేవలం మరదలు పైగా ప్రేయసి మాత్రమే. అర్ధాంగి అవలేదు.

ఆ రోజు ఉదయం ఎనిమిదిన్నరయింది. నాకు మెళకువ వచ్చి అప్పటికే చాలా సేపయింది కానీ, మరదలుపిల్ల వచ్చి మేలుకొలుపు పాడుతుంది కదా అని ముసుగు తన్ని నిద్ర నటిస్తున్నాను.

ఇంతలో నా హృదయరాణి రానే వచ్చింది. వచ్చి, "లే బావా.... బారెడు పొద్దెక్కింది" అని ఎంతో హాయిగా, హృదయానికి తియ్యగా లేపింది. అయినా నేను వెంటనే లేవలేదు. "హు" అని బద్ధకంగా ఇటుకేసి తిరిగాను.

నా నటన అంతా మరదలు కనిపెట్టేసింది కాబోలు "ఐతే నే వెళ్ళిపోతున్నాను...." అంది డాబా దిగి పోబోయి.

"హుహుహు" అన్నాను అలాగే పడుకుని.

"మరయితే లే బావా" అంది ఇందాకటి కంటే తియ్యగా. కళ్ళు తెరిచాను. అప్పుడే తలంటి పోసుకుని వచ్చిందేమో ఎవరో అప్సరస ఆకాశం మీద నుంచి తిన్నగా డాబామీదకి దిగి వచ్చిందా అన్నట్లుంది.

"మరదలూ ! సురేఖా" అంది నా హృదయం. నేను మరికొంచెం సన్నిహితుడనవబోయాను.

"ఛీ.... ఏమిటి పాడు మోహంతో" అని మరదలు నన్ను మందలించింది. అయితే ఆ మందలింపులో మృదుత్వం, మధురత్వం నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఇంతలో తర్వాత పేజీలన్నీ గిర్రున తిరిగిపోయి మళ్ళీ ఈ పేజీ వచ్చేసింది.

"ఏమిటలా దిక్కులు చూస్తారు ? లేవండి" అని మా ఆవిడ గర్జించింది. నిజం చెప్పొద్దూ— నాకు భయంవేసింది. చచ్చినట్టు లేచి పండుం పుల్ల పట్టుకుని నూతి దగ్గరకి పోయాను.

మొహం కడుక్కొచ్చి "కాఫీ ఇయ్యవా ?" అని వినయంగానే అడిగాను. అయినా మా ఆవిడ చిరాకు పడింది.

"నేనేం ఆఫీసర్ పెళ్ళాన్నికాదుగా.... అన్ని పనులూ నేనే చేసుకోవాలి. పొయ్యిమీద ఇంకా పాలు పెట్టలేదు. ఈ లోగా పోయి స్నానం చేసి రండి"అని ఆజ్ఞాపించింది. ఆ మాటల్లోనే "ఒరేయ్ ! చంద్రశేఖరం ! నేను దురదృష్టవంతు రాల్ని కాబట్టే నిన్ను (లోవర్ డివిజన్ క్లార్క్)— పెళ్ళి చేసుకుని ఇలా కష్టాలు పడుతున్నాను. లేక పోతే...."అనే అర్థం ఉందా అని నాకు అనుమానం వచ్చింది. కాని నా అంతరాత్మ ఒప్పుకోలేదు.

అందుకే స్నానానికి ముందు గెడ్డం గీసుకో డానికి ఉపక్రమించాను. పూర్వాశ్రమంలో గెడ్డం గీసుకోడాని వేడినీళ్ళు సరఫరా చేసేది సురేఖ ప్రేమతో— కాని ఇప్పుడు ! ఎందుకు లెండి నా రహస్యాలన్నీ మీతో చెప్పెయ్యడం.

నా భార్య మీద చిరాకంతా గెడ్డం మీద చూపించాను. కొన్ని చోట్ల చిట్లింది, మరికొన్ని చోట్ల తెగింది. మా ఆవిడ నన్ను చూసి "ఇన్నాళ్ళ నుంచి చేసుకుంటున్నా ఇప్పటికీ గెడ్డం సరిగ్గా గీసుకోవడం రాదు." అని పకపకా నవ్వేసింది.

అసలు అలా నవ్వడం సబబేనా మీరే చెప్పండి. 'పాపం ఏదో మొగుడుగారు గెడ్డం గీసుకుంటుంటే బ్లేడు తెగిందే, (బ్లేడు అంటే గెడ్డం అని అర్థం) అని కొంచెం అయినా సానుభూతి చూపించనక్కర్లేదూ ? నిజం చెప్పాలంటే నా గెడ్డం తెగడానికి మా శ్రీమతే కారణం. దానిమీద చిరాకు వల్లే అలా జరిగింది. పోనీలెండి ! తెగిన గెడ్డం మళ్ళీ ఏం చేసినా అంతే, ఇంకా ఎందుకీ గొడవ అని స్నానానికి బయల్దేరాను.

అది శీతాకాలం కాకపోయినా, ప్రేమతో వేడి నీళ్ళు తోడిపి ఉంచితే నా మనసెంత ఆనంది స్తుందో ఆ మాత్రం భార్య అన్న దానికి తెలియ దుటండీ ! అన్నీ తెలుసు. తెలిసే అంత నిర్లక్ష్యం. 'ఎంత మొగుడైనా మేనత్త కొడుకేగా' అనే అహంభావం.

స్నానం పూర్తిచేసి వచ్చి కాఫీ ఇచ్చేలోపులో కాలం వృథా చెయ్యడం ఇష్టంలేక అక్కడున్న పత్రిక తీసి యథాలాపంగా పేజీలు తిరగేస్తూ కూర్చున్నా.

ఇంతలో మా ఆవిడ కాఫీగ్లాసు పట్టుకుని దుమారంలో వచ్చి గ్లాసు అక్కడపెట్టి చేతి. అందివ్వలేదు( పోనీలెండి ) వినుగ్గా "ఏమండోయ్? మీరు అలా అవీ ఇవీ చదువుతూ కూర్చుంటే ఎలా ? ఆ కాఫీ ఏదో చప్పున తాగి బజారుకు పోయి కూరలు పట్టండి" అని నన్ను కోప్పడేసి మళ్ళీ దుమారంలాగే వంటిట్లోకి వెళ్ళిపోయింది.

గుప్‌చిప్‌గా కాఫీ తాగాను. ఆ నాడు నా మరదలైన సురేఖ ఇచ్చిన కాఫీ స్వర్గమైతే— ఈ నాడు నా భార్య సురేఖ ఇచ్చిన కాఫీ నరకం అవాలి.

అందుకే స్వర్గ నరకాలు ఇక్కడే ఉన్నాయన్నారు పెద్దలు.

పెద్ద లేమన్నా— నేను మాత్రం మారుమాట్లాడితే లాభం లేదు కాబట్టి బుద్ధిగా సంచి పట్టుకుని కూరల మార్కెట్‌కి బయల్దేరాను. పక్కింటి వాళ్ళ వంటవాడు కూడా నాకు సాయం వస్తానన్నాడు.

కూరలమ్మే ముసిల్ది నన్ను చూసి జాలిపడి, నవనవలాడే వంకాయలు, లేత పిందెల్లాంటి బెండకాయలు, వెన్న పూసల్లాంటి దొండకాయలు పోసి కదా అని చవగ్గా ఇస్తానంది. పాపం ముసిల్ది అంత సరదా పడుతూంటే మనం కాదనటం భావ్యంకాదని సరకులన్నీ అక్కడే కొనుక్కుని సంచిలో వేసుకుని ఇంటి ముఖం పట్టాను.

దారిలో నా బ్రహ్మచారి మిత్రుడు ఒకడు వీధి మొగలో ఎవరో కాలేజీ అమ్మాయి కోసం నిరీక్షిస్తూ, అంత వరకూ ఉబుసుపోక కోసం కాబోలు నన్ను నిలేసి మా సంసారం బాగోగుల్ని అడగడం ప్రారంభించాడు. నాకు అసలే చిరాగ్గా ఉంది. అందుకనే గట్టిగా కసురుకున్నాను. దాంతోవాడికి కూడ కోపం వచ్చి "నేనేం నీ భర్త ననుకున్నావా అలా కసురుతున్నావ్ ?" అన్నాడు. ఆ మాటలో ఎంత అంతరార్థం ఉందో మీకు తెలుసు. నాలాంటి మంచి భర్తలుండబట్టే అటువంటి మాటలు వాడుకలోకి వస్తున్నాయి. అది వాడి తప్పుకాదు అనుకుని ఇంటికి వచ్చేసేను.

"1. ఇంత ఆలస్యం అయిందేం ?, 2. ఇంత చచ్చు వంకాయలు, ముదర బెండకాయలు, దొండపళ్ళు తెచ్చారేం ? 3. ఇలాంటి బోడి కూరగాయలకి రూపాయి మూడణాలు ఎందుకయింది?' అని వరుసగా ప్రశ్నల వర్షం కురిపించింది మా ఆవిడ.

నేను కూడా విజృంభిద్దా మనుకున్నాను. కానీ మన దేశ నాయకుల ఫోటోలన్నీ ఎదురుగా, వరుసగా కన్పించాయి. అహింసా మార్గ దర్శకమైన భారత దేశంలో పుట్టి భార్యతో దెబ్బలాడటం ఆదర్శనీయంకాదని ఆగిపోయాను. అందుకే శాంతి దూతైన తెల్లపావురం ఒకటి ఎగిరివచ్చి నా భుజం మీద వాలి రెట్టవేసి మళ్ళీ పారిపోయింది.

కల్లోలితమైన నా హృదయ వాతావరణానికి మళ్ళీ, వంటగదిలో గిన్నెలు, గరిటలూ గట్రా, చప్పుడు కావడం ఆరంభించాయి. మా ఆవిడ నా మీద చిరాకుని అలా సున్నితంగా, నా మనసు కష్టపడకుండా వ్యక్తం చేస్తోంది. నేను ఏమీ తోచక కూనిరాగం తియ్యటం ప్రారంభించాను.

ఉన్నట్టుండి వంట గదిలో కోలాహలం ఆగిపోయింది. మా ఆవిడ ఒక చేత్తో గరిట పుచ్చుకుని ఇవతల కొచ్చింది. నేను ముద్దాయిలాగ ఫీలయి పాట మానేశాను.

నాకేసి తీవ్రంగా చూసింది. నా కళ్ళల్లోకి పూర్వం చాలాసార్లు గంటల తరబడి చూసేది గాని ఈ చూపు నేను తట్టుకోలేకపోయాను. ముద్దాయి నేరం ఒప్పుకున్నట్టు బుర్ర వంచేసుకున్నాను.

"ఏమండోయ్ ! అలా పెళ్ళి కూతురిలాగా బుర్ర వంచుకుని కూర్చునే బదులు కుక్క పిల్లకి నీళ్ళుపోసి స్నానం చేయించరాదూ." అంది. ఆ కుక్కపిల్ల అంటే మా ఆవిడకి పంచ ప్రాణాలు. ఎందుకంటే తను అత్తారింటికి వచ్చేటప్పుడు 'సిర'తో పాటు దాన్ని వాళ్ళనాన్న అంటే మా మామయ్య. (అందరూ ఆయన్ని అగ్గిరావుడు అంటారు) ప్రేమతో పంపించాడు. ఆ కుక్కపిల్ల మా మామయ్యకి ప్రతినిధిలాంటి దన్నమాట అది ఎందుకైనా 'కుయ్యో' మంటే నా ప్రాణాలు పైనే పోతాయి. మా ఆవిడ వచ్చి నన్ను చివాట్లతో రేవు పెట్టేస్తుంది. అందుకే ఆ కుక్కని చూస్తే నాకు అసూయ. దాని మీద మా ఆవిడకి ఉన్న ప్రేమలో కనీసం నా మీద వందో వంతైనాలేదు అని అప్పుడప్పుడు నాకు అనిపిస్తూంటుంది. కాని నా అంతరాత్మ నాతో ఏకీభవించదు.

మారు మాట్లాడక మవునంగా లేచి కుక్కపిల్ల దగ్గరికి వెళ్ళాను. అదినన్ను చూడగానే "ఖంయ్" మంది. నేనంటే ఆఖరికి దానికి కూడా లోకువే బిక్కచెళ్ళేస్తానని బతిమాలి నీళ్ళు పొయ్యడం ప్రారంభించాను. సగం స్నానం అయ్యేసరికి, మా పక్కింటి వాళ్ళకుక్క కన్పించి అది పరిగెట్టుకుని పారిపోయి వాళ్ళకుక్కతో ఆడుకోడం మొదలుపెట్టింది మట్టిలో దొర్లుకుంటూ.

"రా.... నీళ్ళు పోసుకుందువుగాని" అని నేను ఎంత పిల్చినా అది రాలేదు. అసలు నా మాటే ఖాతరు చెయ్యలేదు. తెలుగు మర్చిపోయిందేమో అని "కం హియర్" అని ఇంగ్లీషులో చెప్పాను అయినా లాభం లేకపోయింది. "ఇంగవా" అన్నాను. అరవంలో, "ఇదర్ ఆవ్" అన్నాను హిందీలో, అబ్బే ! కుక్క బుద్ధి ఎక్కడికి పోతుంది. రాలేదు.

చివరిసారి ప్రయత్నిద్దాం అని మాతృ భాషలోనే "రా ఇలా" అని గట్టిగా పిల్చాను. అది రాలేదు కాని మా ఆవిడ వచ్చింది. నేను బిక్క



చచ్చిపోయాను. మా ఆవిడ ఏమీ కోప్పడలేదు కాని 'మింగేస్తా జాగ్రత్త !' అన్నట్లు చూసింది.

"అది కాదు. మనకుక్కపిల్ల నా మాట వినకుండా, నీళ్ళు పోయించుకోకుండా పోయి వాళ్ళ కుక్కతో ఆడుకుంటోంది" అని కుక్కపిల్లమీద మా ఆవిడకి ఫిర్యాదు చేసేసాను.

"పోనీ.... అది ఆడుకుంటూంటే ఇప్పుడే పొయ్యాలా నీళ్ళు ! దాన్ని ఆడుకోనియ్యండి" అంది మా ఆవిడ. ఇదేమిటి ? ? ? నువ్వేగా నీళ్ళు పొయ్యమన్నావ్ ! అని నేను ఆశ్చర్యపోయేలోగా "రండి వడ్డిస్తాను అంది.

వెంటనే వెళ్ళకపోతే నిజంగానే వడ్డిస్తుందేమో అని ఆర్జెంటుగా వెళ్ళాను. భోజనం మొదలు పెట్టాను.

అన్నం చిమిడి ముద్దయిపోయి హల్వాలా తయారైంది. పళ్ళులేని మా తాతయ్య కోసం అలాగే ప్రత్యేకం వండేవారు నా చిన్నతనంలో. ఇక పోతే— పప్పులో ఉప్పు వెయ్యలేదు.

"పప్పులో ఉప్పు సరిపోయిందా ?" అడిగింది మా ఆవిడ.

"ఓ.... బ్రహ్మాండంగా సరిపోయింది." అని నేను వంచిన తల ఎత్తకుండా దేవుడ్ని తలుచుకుంటూ భోజనం కొనసాగించ బోయాను.

"మీరలా అంటారని నాకు తెలుసు. ఎందుకలా అబద్ధాలాడతారు. కావాలనే నేను ఉప్పు వేయలేదు. కానీ భార్యకి అబద్ధం చెప్పొచ్చా ?" అని నిలేసి అడిగింది.

"ఉప్పు లేకపోయినా నీ చేతివంట అమృతం" అని నేను కూర్చుని మళ్ళీ భోజనం మొదలు పెట్టాను. వంకాయ వేపుడు శుభ్రంగా మాడిపోయింది పుటం వేసినట్లు.

"కూరెలా ఉంది?"

"అమోఘం" అన్నాను. మాడిపోయిందంటే ముందు చిన్న బుచ్చుకుని తర్వాత ఏడ్పైనా పెట పుచ్చుకుంటుందనే అనుమానంతో.

"ఎందుకలా వ్యంగ్యంగా మాట్లాడుతారు ? అంతగా కష్టమైతే...." అని ఏడవడం ప్రారంభించింది మా శ్రీమతి.

నన్ను తిట్టినా, కొట్టినా బాధపడనుకాని ఏడిస్తే మాత్రం నేనా బాధ సహించలేను. చూసిన వాళ్ళెవరైనా నేను ఏడిపించానని అనుకుంటారని నా భయం. "అబ్బే నే నేడిపించలేదు. అదే సరదాగా ఏడుస్తోంది." అని చెపితే ఎవరు నమ్ముతారు చెప్పండి అందుకే నాకు కళ్ళంట నీళ్ళు కారాయి. వూరుకో పెట్టడానికి ప్రయత్నిస్తూ.

"ఏడవకు.... నువ్వేడుస్తే నాకూ వస్తుంది ఏడుపు.... సాయంత్రం సినిమాకి వెడదాం రెడీగా ఉండు" అని చెప్పి, నేను కూడా లాంఛనంగా ఏడ్చేసి, బట్టలేసుకుని, బయటపడి ఆయాస పడుతూ ఆఫీసు చేరుకున్నాను.

—41 వ పేజీ చూడండి

"లేరండి," అన్నాడు ఆరోన్. "కాని నేను అక్కడ శిల్పవాస్తు విశేషాలను గురించి తల్చుకుని సంతోషించని సమయం లేదు ... అని ఎప్పటికీ నా మనోఫలకంమీద చెక్కేసి ఉంటాయి."

లెఫ్టినెంటు ఇదే ధోరణిలో పడిపోతాడని భయపడిన మిస్ లిడియా, "అవును చాలా బావుంటాయి." అన్నది ఆవలిస్తూ. నన్ను క్షమించండి నాన్నగారూ, తలనెప్పిగా ఉంది, నా గదికి వెళ్ళిపోతాను."

తన తండ్రిని నుదురుమీద ముద్దు పెట్టుకుని, ఠీవిగా లెఫ్టినెంట్‌ని ఉద్దేశించి తల పంకించి, వెళ్లిపోయింది. మిస్ లిడియా. మగ వారిద్దరూ వేటని గురించీ, యుద్ధాలను గురించీ కబుర్లు చెప్పుకుంటూ ఉండిపోయారు.

వాటర్‌లూలో వారిద్దరూ ఒకరికొకరు ఎదురుగా పోరాడారుట; తుపాకులు పేల్చారుట; వారిలో సుహృద్భావాలు వికసించాయి. నెపోలియన్ వెల్లింగ్‌టన్ బ్లూచర్‌లను విమర్శించారు; జింకలనీ, గొర్రెలనీ అడవి పందులనీ వేటాడారు. రాత్రి చాలావరకూ గడచిపోయింది. వారి వద్ద ఉన్న బోర్డో వైన్‌సీసా సైతం ఖాళీఅయింది. కర్నల్‌గారు లెఫ్టినెంటుతో కరచాలనం చేసి ఇంత స్వల్పాతిస్వల్పంగా ప్రారంభం అయిన పరిచయం ఇంకా పెరిగేట్లు చూడాలని చెప్పాడు. ఆ తర్వాత ఇద్దరూ శయనించటానికని నిష్క్రమించారు. (ఇంకా వుంది)

* 'సగం సోల్జరు' అంటే పెన్షన్‌మీద ఉన్నవాడు అని అర్థం — అ.

నేను వెళ్ళగానే గడియారం ఒక గంటే కొట్టింది. మిగిలిన తొమ్మిదీ ఇంకా కొట్టదేం చెప్మా అని పైకి చూసాను. కొంప మునిగింది. పది న్నరయింది. ఈ లోగా ఆఫీసరుగారు బంట్రోతు చేత ఖబురు పంపించారు పేరంటానికి రమ్మని భయపడుతూ లేచివెళ్ళాను.

"ఎందుకింత లేటయింది ?" అని దూలాల కేసి చూస్తూ అడిగాడు ఆఫీసర్‌గారు.

"మా ఆవిడ...." అని ఇంకా ఏదో చెప్ప బోయాను.

"కొత్తగా పెళ్ళయిందా ?"అని ప్రశ్నించారు. ఆయన ముసిముసి నవ్వులు నవ్వుతూ.

"నరేసార్" అన్నాను నేను కూడా కొంచెం పళ్ళికిలించి సిగ్గుపడుతూ.

కాని వెంటనే "ఏడిశావ్ ! నోర్ముయ్ ! వెళ్ళి పని చూసుకో, మళ్ళీ ఇలా లేటుగా వస్తే జాగ్రత్త" అనే మాటలు నేను తట్టుకోలేక ఎగిరిపోయి వచ్చి నా సీట్లో పడ్డాను.

మా హెడ్ క్లార్కు కుచేలుడుగారు నన్ను చూసి 'ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండే పాపాయి' లాగ నవ్వుతూంటారు. నాకు పెళ్ళికాక పూర్వం నన్ను చూస్తే ఇంకా ఇదిగా, అప్యాయంగా (బోలెడు ఆడపిల్లలున్న తండ్రి కాబట్టి) నవ్వేవారు. కానీ అప్పటి నవ్వుకి, ఇప్పటి నవ్వుకి చాలా భేదం ఉంది.

"ఒరేయ్ అంతరాత్మా ! ఇదంతా పెళ్ళివల్ల వచ్చిన నష్టం. దీనంతకీ కారణం మన పెళ్ళాం. ఇప్పటికైనా తెలిసిందా పెళ్ళివల్ల ఎన్ని నష్టాలో" అని నా అంతరాత్మకి నచ్చచెప్ప బోయాను. కానీ వాడు కూడా మా ఆఫీసర్‌గారిలా 'నోర్ముయ్' అన్నాడు.

'సరే' అని ఫైల్సుతీసి ముందేసుకుని కూర్చు న్నాను. నా ఆలోచనలకి అంతరాయం కల్గిస్తూ ఆఫీసు గడియారం ఒంటి గంట కొట్టింది.

ఆత్మా రాముడు 'నాకు ఆకలేస్తోందోయ్' అన్నాడు. 'నువ్వెవరోయ్' అన్నట్లు చూసాను. ఈ మధ్య అట్టే పరిచయం లేనట్లు "నేనా ! నేను నీ అంతరాత్మ కజిన్ బ్రదర్ని. నాకు ఆకలేస్తోంది నడు హోటల్‌కి" అని నన్ను హోటల్‌కి నడిపించాడు.

# పెళ్ళొద్దు బాబోయ్...

15 వ పేజీ తరువాయి

మండుటెండలో నడిచి హోటల్ లోకి వెళ్ళి కూర్చునేసరికి ప్రాణం లేచివచ్చినట్లయింది. అక్కడున్న సర్వర్ ప్రియురాలికంటే అప్యాయంగా నన్ను పలుకరించి "ఏం కావాలిసార్" అనడిగాడు.

"ఏముంది ?" అనడిగాను.

దానికి సమాధానంగా ప్రియురాలికంటే తోత్తైన దండకం చదివాడు. "సరే పకోడి ప్లేట్లూ" అన్నాను. మంచి నీళ్ళు కూడా ఇచ్చి, ఇందాకటికంటే అప్యాయంగా, ప్రేమతో "ఇంకా ఏమి కావాలి సార్ ?" అనడిగాడు. వాడు అంత ప్రేమగా అడుగుతూంటే నా హృదయం ద్రవించి కళ్ళంట నీళ్ళు తిరిగాయి. వాడు నా మీద చూపించే అప్యాయతలో కనీసం పదోవంతు అయినా మాఆవిడ నా మీద చూపించి ఉంటే నేనీ కథ వ్రాయక పోదునేమో !

అందుకనే నా సంతోషంలో సర్వర్‌ని తెగ పొగిడేస్తుంటే కౌంటర్ దగ్గర అయ్యర్ చిల్లరతో సత్తు రూపాయి ఇచ్చేసేడు. ఆ సంగతి నాకు తర్వాత తెలిసిందనుకోండి. అయినా దీని కంతకీ కారణం ఏమిటంటారు ? నేను మా ఆవిడ్ని పెళ్ళి చేసుకోవడమేకదా. ఇంతలో అంతరాత్మపైకొచ్చి "ఇది నీ తెలివి తక్కువ" అని చెప్పేసి మళ్ళీ లోపలికి చక్కా పోయాడు. నేను మళ్ళీ ఆఫీసు కొచ్చేసేను.

టిఫిన్ కొంచెం దిట్టంగా పడిందేమో ఆత్మా రాముడు నిద్రపోతోందన్నాడు. 'అయితే నా కెందుకు చెప్పడం నిద్రపో' అని కోప్పడ్డాను. నేను మళ్ళీ మాట్లాడడానికి వీల్లేకుండా అంతరాత్మ వచ్చి నాకు జోల పాడేసింది. నిద్రలో నేను ప్రొద్దుట సగం కని ఆపేసిన కల పూర్తిగా కన బోయాను. కాని కల మళ్ళీ క్లైమేక్స్ కొచ్చేసరికి మా ఆవిడ వచ్చి నన్ను కలలోనే లేపేసింది. నేను కళ్ళు తెరచి చూసేసరికి ఎదురుగా ఆఫీసు ఫైల్ ఉంది. "ఓహో ఇది కలా !" అనుకునే లోపులో మా ఆవిడ నవ్వుమొహం లెడ్జర్ గళ్ళ మధ్య నుంచి కిటికీలోంచి హీరోయిన్ లాగ కన్పించి నన్ను చూసి నవ్వడం మొదలుపెట్టింది.

ఆ నవ్వులో "ఏమండోయ్ చంద్రశేఖరం గారూ.... మీరు అస్తమానం నా గురించే ఆలోచిస్తే ఎలా ?" అనే అర్థం స్ఫురించింది. "అబ్బే నీకోసం ఎవరు ఆలోచించారు." అన్నాను. 'నాకు తెలుసులెండి' మళ్ళీ కిలకిలా నవ్వింది.

నాకు ఉడుకు మోత్తనం వచ్చి కలంతీసు కొని మా శ్రీమతి రూపం మీద 'ఇన్‌టూ' పెట్టేసేను. మా శ్రీమతి రూపం చిన్న బుచ్చుకుని మళ్ళీ కనిపించలేదు.

కానీ అరగంట తర్వాత ఆఫీసర్‌గారుగాడు నన్ను పిలిచి, నన్నేమీ సంజాయిషీ అడక్కుండా, తను గుక్క తిప్పుకోకుండా, పది నిముషాలసేపు నన్ను చివాట్లువేసి "మళ్ళీ ఇలాగ చేస్తే నీ కాన్ఫిడెన్‌షియల్ రిపోర్టు మీద నేను ఇన్‌టూలు పెట్టాల్సి వస్తుంది. జాగ్రత్త !" అని చెప్పేసి, మళ్ళీ నేను ఏదో మాట్లాడి సమాధానంగా మళ్ళీ చివాట్లు తినకుండా బయటికి పొమ్మన్నాడు.

తిరిగి నా సీట్‌కి వచ్చేస్తూంటే మా లేడీ టైపిస్టు నన్ను చూసి నవ్వింది. నాకు పెళ్ళికాక పూర్వం, నేను అక్కడే పనిచేస్తున్నప్పుడు అదే అమ్మాయి నన్ను చూసి నవ్వేది. కాని ఆ నవ్వుకి, ఈ నవ్వుకి చాలా తేడా ఉంది. అయితే దీనంతకీ మూల కారణం— నేను మా సురేఖని పెళ్ళాడ్డమే.

అప్పటికి సాయంత్రం నాలుగు గంటలు అవ్వొచ్చింది. ఆఫీసు ఇంటి బెల్లు కొట్టెయ్యగానే నాకు ఇంటికి వచ్చెయ్యటం ఇష్టంలేక "ఏం చెయ్యాలి ?" అని ఆలోచించడం ప్రారంభించాను.

ఇంతలో ఆఫీసరుడు నన్ను పిలిచి ఒక అర్జంటు ఫైల్ ఇచ్చి ఏదో రెఫర్ చేసి స్పెషల్ డ్రాఫ్టు ఒకటి తయారు చెయ్యమన్నాడు అర్జంటుగా. మామూలప్పుడయితే నే నందుకు నానుక్కునే వాడినేమో. అప్పుడు మాత్రం ఆఫీసర్‌ని ముద్దు పెట్టుకోవాలనిపించింది. ఎందుకంటే నాకు తొందరగా ఇంటికి వెళ్ళడం ఇష్టంలేదు. అప్పుడే ఇంటికి వెడితే మా ఆవిడ్ని సినిమాకి తీసుకు వెళ్ళాలి. "నేనంటే అంత లక్ష్యం లేనప్పుడు



పరిమళ జవాజి మరియు జాస్మిన్ అగరు బత్తులుకూడ ఆహ్లాదము కలిగింపగలవు.

—: స్త్రీలకు శుభవార్త :—

"కాంట్రాసెప్" మాత్రలతో గర్భనిరోధం ఇక సమస్య కాదు

పశ్చిమ బెంగాలు డ్రగ్ కంట్రోలు లేబరేటరీలలో పరిశోధన చేయబడి, దీని గుణము రుజువుచేయబడినది. ఒక సీసాలో 36 'కాంట్రాసెప్' మాత్రలు వుండును. బహిష్ఠు అయిన రోజునుంచి 14 రోజులు వరుసగా 36 మాత్రలు వాడిన (తినిన) ఆరు నెలలవరకు గర్భమురాదు. (గర్భము వచ్చిన తరువాత యిది వుపయోగపడదు) అనేక ఆస్పత్రులలోను, అసంఖ్యాక స్త్రీలచేతనూ వాడబడి తృప్తికరముగా పని చేయుచున్నట్లు చెప్పబడుచున్నది. దీనిని వుపయోగించి అధిక సంతానము కలుగకుండా చేసుకొనుట సులభము. ఇందులో అపాయకరమైన వస్తువులు కలుపబడలేదు. నమ్మకమైన ఔషధము.

36 మాత్రలు గల కాంట్రాసెప్ సీసా 1 కి (పోస్టేజితో) రు. 8-60 న.పై.

రెప్కో లేబరెటరీస్, కలకత్తా-13 వారి ఉత్పత్తి. వివరములకు దక్షిణ భారతముకు ఏజంట్లు:


N. గోపాలరావు & కంపెనీ, 10/129, పార్కు రోడ్, విజయవాడ-1.

మలబద్ధమును పోగొట్టును

వేక్యులేక్స్

రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు

క్రొత్తగా అభివృద్ధి పరచిన వేక్యులేక్స్ మీ పొట్టను పూర్తిగా శుభ్రపరుస్తుంది, మలబద్ధమును పోగొడుతుంది. ఇంటిల్లపాదికీ మంచిది.




వేక్యులేక్స్

తీయని విరేచనకారి బిళ్లలు

నికొలాస్‌వారి N తయారు

నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు

V.O.S.TEL.

# పెళ్ళొద్దు బాబోయ్...

నేనెందుకు తీసుకు వెళ్ళాలి ?" అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నేను అడగకపోయినా అంతరాత్మ వచ్చి 'నువ్వు తప్పించుకోలేవు"అని వార్నింగ్ ఇచ్చి మళ్ళీ వెళ్ళిపోయాడు.

మొత్తానికి ఆఫీసర్ చెప్పినవని ఖచ్చితంగా చేసేసి క్లైమ్స్ చూసుకునేసరికి ఏడు గంటలయింది 'హమ్మయ్య' సినిమా గండం తప్పిందనుకుని బయటపడి ఇల్లు చేరుకునేసరికి మరో అరగంటయింది.

తలుపు కొట్టాను. సమాధానం రాలేదు. ఓపికపట్టి అలాగే మరో రెండు సార్లు కొట్టాను. మూడు నిముషాలు గడిచేయి. కానీ తలుపు తెరవబడలేదు. మరో రెండు నిముషాలు గడిచాక తలుపు తీసింది మా శ్రీమతి.

చక్కగా అలంకరించుకుని ఉంది. 'ఎన్నడూ లేనిది ఏమిటీ వింత!' అని నేను ఆశ్చర్య పోయాను కానీ మా ఆవిడ మొహంలోని చిరాకు నా ఆశ్చర్యాన్ని అణచివేసింది. సినిమా కోసం కాబోలు ఈ సింగారం అని నేను కనిపెట్టేసేను. రాబోయే 'కోల్డ్ వార్'ని తలుచుకుని నా గుండె గతుక్కుమంది.

అయినా నే నెందుకు దొరికి పోవడం అని సగం చదివి అట్టే పెట్టేసిన ప్రొద్దుటి పత్రిక తీసి పూర్తి చెయ్యడం ప్రారంభించాను. మా సురేఖ ఏమీ మాట్లాడలేదు నేను అంతకంటే మౌనంగా ఉన్నాను. పత్రిక తిప్పుతున్న పేజీల చప్పుడు మాత్రం వస్తోంది. మా ఆవిడ కొరకొరా చూసింది. ఈ తతంగం అంతా అయ్యేసరికి ఎనిమిదిన్నరయింది.

రాత్రికి ఇక 'పస్తు' కాబోలు అన్నాడు. ఆత్మారాముడు. దానికి నేనేం చేస్తాను. అందుకనే కాబోలు మా ఆవిడే ముందు మాట్లాడేసింది, ఏమని— 'నేను రాత్రి వంట చెయ్యను' అని.

నాకు నిజంగా బహిరంగంగా వచ్చేసింది కోపం. లేచి నుంచుని "ఐతే నేను హోటల్‌కి పోతా" అన్నాను. సర్వర్ ఆప్యాయత గుర్తు తెచ్చుకుంటూ

"వెళ్ళేటప్పుడు క్యారియర్ పట్టుకుని మరీ వెళ్ళండి." అని ఆర్డర్ జారీ చేసింది శ్రీమతి జరీచీరకేసి చూసుకుంటూ. కోపంగా సురేఖ కేసి చూశాను. నిజంగా చాలా అందంగా ఉంది. నా హృదయం ఒక్కసారిగా కరిగి పోయింది.

అయినా అలా మెత్తబడ కూడదని "అదేం లాభంలేదు. చేస్తే వంట చెయ్యి, లేకపోతే నేను హోటల్‌కి పోతాను. క్యారియర్ తీసుకు రావడానికి నేనేం నౌఖర్నికాదు" అన్నాను. అనేసిన తర్వాత అంత బింకంగా ఎలా అనగల్గానా అని నాకే సందేహం వచ్చింది.

ఆడవాళ్ళకి అనితరమైన అందుబాటులో ఉన్న విద్య— ఏడువడం. అందుకనే అతి సులువుగా మా ఆవిడకి కళ్ళంట నీళ్ళు తిరిగాయి. ఎందుకో గాని నేను కూడా కళ్ళు తుడుచుకుని క్యారియర్ పట్టుకెళ్ళి హోటల్‌కి వెళ్ళి భోజనం తీసుకొచ్చాను.

'ఇటువంటి సమయములలో గంభీర రసము పోషించవలెను' అని అదేదో పుస్తకంలో చదివినట్టు జ్ఞాపకం వచ్చి ఇంకా అలాగే ముఖభావం వహించి భోజనం పూర్తి చేసేను.

అప్పటికీ పూరుకోకుండా "హోటల్ భోజ

సిం చాలా బాగుంది" అని రెండుసార్లు చెప్పాను. ఇంకా వినపడలేదేమో అనే అనుమానంతో మళ్ళీ మూత్యం మూతోసారిగా "హోటల్ భోజనం చాలా బాగుంది" అని చెప్పబోయాము.

అంతే ! దానితో మా ఆవిడ తప్పుమని తోక తొక్కిన త్రాచులాగ లేచింది. నాకు మతి పోయింది. అప్పుడు ఇంక అసలు పట్టుకుని లాభంలేదు, వేళులు కాలిపోయాంజ.

'మీకంత హోటల్ భోజనం బాగుంటే నేను మా నాన్నదగ్గరికే పోతాను. మీరు హోటల్లోనే భోంచేస్తూ కూర్చోండి" అని పెట్టె తెరచి అందులో భద్రంగా దాచుకున్న, నేను తనకి రాసుకున్న ప్రేమలేఖలన్నీ తీసి నా ముఖాన్న విసిరి కొట్టి — తన బట్టలన్నీ అందులో ఆదరా బాదరాగా సర్దుకోవడం మొదలు పెట్టింది.

జరగబోయే కథ నా కళ్ళ ముందు సినిమా రీలులాగా కనిపించసాగింది. మా మామయ్య (అగ్ని రాముడు) వస్తాడు. తన కూతుర్ని (నా పెళ్ళాన్ని) నేను కష్టపెట్టినందుకు బహుమతిగా నా చెమ్మా (అంటే ఏమిటో నాకు తెలియదు) లెక్క గొట్టి అంతే గాకుండా చావగొట్టి, చెవులు మూసి, పైగా వాళ్ళ వూళ్ళోకి తీసుకెళ్ళి వూరేగిస్తాడు. అత్తగారు పడిన పతి నక్కుబాయిని చూసి అమ్మలక్కలు ముక్కుమీద వేలేసుకున్నట్లు అప్పుడు నన్ను చూసి అయ్యో అన్నలంతా జాలిపడతారు.

అది తల్చుకుంటే నాకు వళ్ళు జలదరించింది. కథ అలాగయితే బాగుండదని కాబోలు నా అంతరాత్మ నా నోరు మూసి పైకి వచ్చి మా ఆవిడ్ని ప్రతిమాల సాగింది. దాంతో మా ఆవిడ కొంచెం శాంతించింది. శాంతించినట్లు ఉదాహరణగా "ఐతే సరేండి, సెకండ్‌షోకి వెళ్దాం" అంది.

నేను 'వద్దు' అనడానికి వీల్లేకుండా నా అంతరాత్మ నా నోరు ఇంకా మూసేసి ఉంచింది. రిక్షా పిలిచింది. సినిమాకి బయల్దేరాం, నేనూ, నా అంతరాత్మ, మా ఆవిడానూ. ఆత్మారాముడు నిద్రొస్తోందని ఇంట్లోనే ఉండి పోయాడు.

సినిమా హాలు దాకా వచ్చాక "నే నెందుకు మధ్యలో" అని అంతరాత్మ మాయమైపోయాడు.

నేను ఇందాకటి గంభీర రహస్య మళ్ళీ పోషించ సాగాను. సినిమా మొదలు పెట్టేరు. మా ఆవిడ సినిమా చూడటంలో లీనమై పోయింది. నాకు మటుక్కు మధుర స్మృతులేవో జ్ఞాపకం రాసాగాయి. మనో డైరీ వెనక్కి తిప్పి చూసాను.

ఒకరోజు సాయంత్రం— నాకు పెళ్ళికాక పూర్వం నేను మా మామయ్య గారింటికి సెలవులకి వెళ్ళినప్పుడు నేను నా 'ప్రేమరదలు' సురేఖా సినిమాకి బయల్దేరాం.

"ఏ సినిమాకర్రా !" అనడిగింది వాళ్ళ బామ్మ మరియు మా అమ్మమ్మ. మరేదైనా సినిమా అంటే కోప్పడుతుందని ఆ మధ్య తను చూసిన 'శ్రీరాములవారి చరిత్ర'కి అని చెప్పాం. "ఐతే నేనూ వస్తాను. మళ్ళీ చూడాలి" అంటూ ఆవిడ కూడా బయల్దేరింది.

"చచ్చాంరా" అనుకున్నాం, నేనూ, సురేఖా, ఇంతలో మళ్ళీ ఏమనుకుందోగాని "నేనురాను. మీరు వెళ్ళండి" అని చెప్పి ఆవిడ హరికథా కాలక్షేపానికి వెళ్ళిపోయింది.

తర్వాత మేం సినిమాకి వెళ్ళాం. ఆ సినిమా పేమిటో మాఇద్దరికీ కూడా జ్ఞాపకం లేదు. సినిమా ఇట్టే అయిపోయింది. తిరిగి ఇంటికివచ్చేసాం.

"సినిమా ఎలా ఉందిరా?" అనడిగిందిఅమ్మమ్మ.

"చాలా బాగుంది బామ్మా" అని చెప్పేసింది సురేఖ.

ఆ విధంగా ఆ రోజు సుఖాంతంగా గడిచి పోయింది ఇంతలో అసలు సినిమా ఇంటర్వెల్ అయింది. నన్ను నేను చూసుకుంటే— మా ఆవిడకి చాలా ఎడంగాగా కూర్చుని ఉన్నాను.

లాభంలేదు కరిగి పోతున్నా ననుకుని బింకంగా, దూరంగా జరిగి కూర్చున్నాను. మొత్తానికి మరో గంటన్నరలోగా సినిమా అయిపోయింది.

రిక్షాలో దూరదూరంగా కూర్చునే ఇల్లు చేరుకున్నాం. అదే రహస్య నవీనం మరొక్క వారం రోజులైనా పోషిస్తేనే గాని పరిస్థితులు అదుపులోకి రావడం కష్టసాధ్యమని నాకు నేనే ఉద్బోధించుకున్నాను.

ఇంటికొచ్చి బట్టలు మార్చుకుని మా శ్రీమతి నిద్రపోయేవరకూ ఇందాకటి పత్రికే మళ్ళీ ఒకసారి 'రివిజన్' చేసుకున్నాను. తరువాత నేను కూడా నిద్ర కుపక్రమించాను.

అలాగే పడుకొని ఆరోజు దినచర్య అంతా ఒక్కసారి నెమరు వేసుకున్నాను. నేను సమంజసంగా వ్యవహరించానని నాకు నేనే ధైర్యం చెప్పుకున్నాను. "ఇంకా ఇల్లాగే వ్యవహరించాలి" 'నేను' నాకు చెప్పింది.

అయినా ఎందుకో మళ్ళీ మనసు మా ఆవిడ మీదకి పోయింది. "పాపం" అని జాలివేసింది. "నేనింత క్రూరంగా ప్రవర్తించినందుకు బాధ పడిందేమో" అని అనుమానం వచ్చింది.

ఏం చేస్తోందో చూద్దామని ఆమెకేసి తిరిగాను తను కూడా ఇటుతిరిగి నన్ను చూసి నవ్వింది. "మీ మనస్సుని కష్టపెట్టానా" అన్నట్లు.

నేను ఈ ప్రపంచంలో దేనికైనా సరే సమాధానం చెప్పగలను. కానీ ఆ నవ్వుకి మాత్రం ఎదురు చెప్పలేను. నా గంభీరత దెబ్బతింది. అంతే! నేను పూర్తిగా కరిగిపోయాను — ఇప్పటికి కథ సుఖాంతమేకాని.

మళ్ళీ తెల్లవారబోతోంది. నిన్నటి అనంపూర్ణ స్వప్నమే మళ్ళీ వచ్చింది. నిన్నటి లాగే మధ్యలో మా ఆవిడ వచ్చి నన్ను ఈ కథ రెండో పేరాగ్రాఫ్‌లో లాగ నిద్రలేపేసింది.

"మనిద్దరి కథ మళ్ళీ మొదలు" అన్నాను.

"కాదు. మనిద్దరం త్వరలో ముగ్గురం. అవబోతున్నాం" అంది తియ్యగా—

నేను ఆక్షణంలో సంబర పడబోయాను. కాని ఇక మీదట కథ ఇంకెంత కష్టంగా ఉంటుందో అని భయంవేసి, మరు క్షణంలోనే భవిష్యత్‌లో పడబోయే బాధల్ని తలుచుకుని ఏడవటం మొదలు పెట్టాను. ఇవన్నీ తెలియని మా ఆవిడ నేను తన్మయుణ్ణయి పోయానని అపోహ పడింది.

కాబట్టి నా స్వానుభవముతో, బ్రహ్మచారి సోదరులకి ఇచ్చే సలహా ఏమనగా :— మీరు మాత్రం ఈ సంసార సాగరంలోకి దూకకండి. (చూశారుగా నా బాధలు) ఈ బాధలు తప్పించుకోవాలంటే మీరు ఇప్పుడే అనెయ్యండి. "పెళ్ళొద్దు బాబోయ్" అని ★


EFAR REGD



రాసెక్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లి.
ఎఫ్. రాసెక్ & కం.
ప్రయివేట్ లిమిటెడ్
బొంబాయి.2 కలకత్తా.1 మద్రాసు.1
పో.బా. 2006 పో.బా. 2121 పో.బా. 124

ఇంటికి వచ్చేటప్పుడు
Parry's పారీస్
మిఠాయిలు మరచిపోవద్దు



పిల్లలకెంతో ఇష్టము
పారీస
మిల్క్ టాఫీ
తయారీ:
పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు